**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : **విజయవాడ,**

**తేది : 12 ఫిబ్రవరి, 2022.**

## ఆటోనగర్‌లు, పారిశ్రామిక వాడలపై ఇచ్చిన జి.వోనెం 5,6 లను ఉపసంహరించుకోవాలి

రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఉన్న ఆటో నగర్‌లు, పారిశ్రామిక కేంద్రాలను తరలించే పేరిట వారి భూముల మార్కెట్ విలువపై సగం చెల్లించాలని లేదా సగం భూమి అప్పజెప్పాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జి.వో.నెం.6 ఉపాధిని, చిన్న పరిశ్రమలను దెబ్బకొట్టేదిగా ఉంది. దీనిని తక్షణం ఉపసంహరించుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

కొన్ని దశాబ్దాల క్రితం అనేక పట్టణాల్లో పారిశ్రామికాభివృద్ధికోసం చిన్న, చిన్న యజమానులకు ఆటోనగర్, పారిశ్రామిక కేంద్రాలలో స్థలాలు కేటాయించారు. వారు నాడు దాన్ని ప్రభుత్వం నిర్ణయించిన ధర చెల్లించి కొనుక్కున్నారు. పారిశ్రామికాభివృద్ధికోసం నాడు ప్రభుత్వాలు కూడా రాయితీలు, ప్రోత్సాహకాలనిచ్చాయి. ఇప్పుడు అవి కొన్ని చోట్ల నగరంలో భాగమైపోయాయి. వాటి వల్ల కాలుష్యం పెరుగుతుందని, దూర ప్రాంతాలకు తరలించాలని ప్రభుత్వం జి.వో.నెం.5 విడుదల చేసింది. అలా తరలించాల్సి వస్తే వారి భూములకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించాలి. తిరిగి పరిశ్రమలు ఏర్పాటు చేసుకోడానికి తగు సహాయం చేయాలి. దానికి భిన్నంగా యజమానుల నుండే డబ్బులు వసూలు చేయడానికి పూనుకోవడం సమంజసం కాదు. ఇది పర్యావరణాన్ని పరిరక్షించడం కన్నా ప్రభుత్వ ఆదాయం కోసం చిన్న పరిశ్రమల యజమానులను శిక్షించడంగా మారుతుంది.

ఈ పారిశ్రామిక కేంద్రాలపై ఆధారపడి లక్షలాదిమంది ఉపాధి పొందుతున్నారు. ఇప్పుడు వీటిని తరలించే పేరుతో పరిశ్రమలు మూతపడితే కార్మికులంతా వీధినపడతారు. చిన్న యజమానులు నష్టపోతారు. ఇది రాష్ట్రాభివృద్ధిని కూడా దెబ్బకొడుతుంది. దీనిపై ప్రభుత్వం పునరాలోచించాలని సిపిఐ(యం) కోరుతున్నది.

కాబట్టి తక్షణం ఈ రెండు జి.వో.లను ఉపసంహరించుకొని యజమానుల సంఘాలతో చర్చించి ఉమ్మడి అవగాహనకు రావాలని రాష్ట్ర ప్రభుత్వానికి సిపిఐ(యం) సూచిస్తున్నది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి